06ATP27_06ATP27.qxd 27-02-2023 PM 10:56 Page 1



## ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్ దినోత్సవం




మ్యాజిక్ దృశ్యం

సైన్స్ ఫెయిర్ గురించి తెలియజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో ఇంగ్లీష్ మీడియం శ్రీనివాస విద్యానికేతన్ హై స్కూల్‌లో ఘనంగా సైన్స్‌ఫెయిర్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్ దినోత్సవానికి ముఖ్య అతిథిగా తహశీల్దారు ఈశ్వరయ్య శెట్టి ప్రారంభోత్సవం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు స్టూడెంట్స్ లెట్ కాన్ఫిడెన్స్ అనే ప్రాథమిక తరగతుల నుంచి నూతన కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం శ్రీకారం చుట్టింది. దాదాపు 135 నమూనాలను విద్యార్థిని, విద్యార్థులు రూపొందించారు. ఆధునిక విద్యా బోధనలో అనేక మార్పులు వచ్చాయని, శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు. పట్టణం కంటే దృశ్యం ఎంతో విద్యార్థిని విద్యార్థులకు ప్రజలకు ఎంతో ఆసక్తి కరమైనది ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. పాఠ్యాంశాల మీద విద్యార్థిని విద్యార్థులకు ఆసక్తి పెరుగుతుంది. గ్రహణ శక్తి కూడా పెంపొందించే పాఠ్యపుస్తకాల మీద, సిలబస్ మీద ఆసక్తి కలిగించడానికి విద్యార్థుల్లో దాగి ఉన్న నిర్మాణ నైపుణ్యాలను కళాత్మకమైన మేధా శక్తిని వెలికి తీయడంతోపాటు విద్యార్థుల్లో ప్రయోగ శాలలకు తెలివిని సమకూర్చడానికి దోహద పడుతుందని తెలిపారు. అందులో భాగంగా గ్రామంలో ఉండే పాఠశాల్లోని విద్యార్థులు పాఠశాలకు ఎంతో ఆసక్తితో తిలకించారు. ఆ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు కూడా మేమే కూడా మా పాఠశాలల్లో చేయాలని ఆలోచన వచ్చిందని విలేకర్లకు తెలియజేశారు. అనంతరం వచ్చిన వారందరికీ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమ, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

శెట్టూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

భారతీయ జనతాపార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ నగరూరు రాఘవేంద్రకిమొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం కళ్యాణదుర్గం అసెంబ్లీ శెట్టూరు మండలంలో లక్ష్మంపల్లి, కంబాలపల్లి, ఎర్రబోరేపల్లి, చెర్లోపల్లి, కైరేవు, బచ్చేహళ్లి, చిన్నంపల్లి గ్రామాల పాఠశాలల్లో, సచివాలయాల్లో ఉంటున్నటువంటి గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి, శెట్టూరు మండల అధ్యక్షుడు వెంకటరమణ స్వామి, సీనియర్ నాయకులు నంజుండరావు,మాజీ అసెంబ్లీ కన్వీనర్ రాంపురం లేపాక్షి కిసాన్,మోర్చా మండల అధ్యక్షులు నాగరాజు, ఇంటలెక్చువల్ సెల్ జిల్లా కో-కన్వీనర్ ఈశ్వర , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గసంగమేశ్వర స్వామి ఆలయం హుండీల లెక్కింపు

- హుండీల ద్వారా ఆదాయం రూ.81,884లు, అన్నదానంలో రూ.6.040లు



శ్రీ బుగ్గసంగమేశ్వరస్వామి వారి హుండీల లెక్కింపు దృశ్యం.

గుంతకల్లు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

గుంతకల్లు మండలం బుగ్గసంగాల గ్రామంలో వెలసిన దక్షిణకాశీగా పిలవబడుతున్న పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గసంగమేశ్వరస్వామి వారి దేవస్థాన ంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో శ్రీవారికి భక్తాదులు సమర్పించిన హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. సోమవారం విజయవాడ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల ఆదేశాల మేరకు గ్రామపెద్దల సమక్ష్యంలో ప్రత్యేక తనిఖీ అధికారి దేవాదాయ ఉరవకొండ శాఖ ఇన్‌స్పెక్టర్ రామతులసి పర్యవేక్షణలో ఆలయంలో భక్తాదులు తమతమ మ్రొక్కుబడుల రూపంలో సమర్పించుకున్న కానుకలు హుండీల లెక్కింపు చేపట్టారు. అధికారులు తెలిపిన వివరాల మేరకు... 13-12-2022 నుండి 27-02-2023 వరకు శ్రీవారి కానుకల లెక్కింపు ద్వారా రూ.81,884లు నగదుతో పాటు అన్నదానం హుండీ ద్వారా రూ.6,040లు ఆలయ ఆదాయంగా సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఆలయ అర్చకులు మంజుస్వామి,సంపత్‌స్వామి, ఆలయ సిబ్బందితో పాటు గ్రామపెద్దలు జయరామిరెడ్డి, తిరుమలరెడ్డి, చిన్నలాల్‌రెడ్డి,అంజన్‌రెడ్డి,వి.సుంకిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజినేయస్వామి బ్రహ్మోత్సవాలు

గుడిబండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



స్వామి వారిని ఊరేగిస్తున్న దృశ్యం

గుడిబండ మండల పరిధిలోని హిరేతుర్పి గ్రామంలో శ్రీ ఆంజినేయ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా స్వామి వారికి జ్యోతుల ఉత్సవాలు, బ్రహ్మ రథోత్సవం, ఉరుసు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో మండలంలోని ప్రజలతోపాటు కర్ణాటక రాష్ట్రానికి చెందిన భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## తెదేపా పాలనను స్వాగతిద్దాం...

సైకో దుష్ట పాలనను తరిమికొడదాం... - మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్



గ్రామస్థులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్

గుంతకల్లు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రస్తుత వైకాపా ప్రభుత్వ సారథి ముఖ్యమంత్రిగా ఓ సైకో తీరులో దుష్ట పాలన పట్ల జాగృతం కావాలని, సదరు పాలనను రాష్ట్రం నుండి తరిమికొట్టి తెదేపా పాలనను స్వాగతించే ందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన తన నేతృత్వంలో మండల పరిధిలోని దోనిముక్కల, మల్లేనిపల్లి గ్రామాలలో పర్యటిస్తూ " ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి " అన్న కార్యక్రమం నిర్వహించగా ఆయా గ్రామాల ప్రజల పెద్దఎత్తున సమీకరణతో పార్టీశ్రేణులను స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటా ప్రజలను పరామర్శిస్తూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయంతో ముఖ్యమంత్రిగా చంద్రబాబును స్వాగతించాలని కోరారు. ఈక్రమంలోనే ఆయా ప్రాంతాల ప్రజలను జాగృతం చేయాలన్న సంకల్పంతో తమ అధినేత ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజల పట్ల జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలుతో కూడిన ఆక్రమణల తీరుపై " ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి " అన్న నినాదంతో వైకాపా అధినేత ఓ సైకోగా దుష్ట పాలనను తరిమికొట్టేందుకు సిద్ధం కావాలన్నారు. త్వరలోనే రానున్న ఎన్నికల సమరంలో మీ అమూల్యమైన ఓటు హక్కు సద్వినియోగంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ద్వారా ముఖ్యమంత్రిగా చంద్రబాబును స్వాగతించాల్సిన ఆవశ్యకత ఉందన్న సత్యాన్ని గుర్తించాలని హితవుగా ఉద్ఘాటించారు. ఈక్రమంలోనే సర్పంచు యు.శ్రీరాములు నేతృత్వంలో ఆయా గ్రామాలలోని దాదాపు 10 కుటుంబాలు తమతమ సభ్యులతో ఆయన సమక్ష్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం స్వీకరణతో తమ మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యువనేత ఆర్.అనిల్‌కుమార్‌గౌడ్, పట్టణ,గ్రామీణ ప్రాంతాల పార్టీ శ్రేణులు, అభిమానులు, తెలుగుతమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కార్పియో - ఆయిల్ ట్యాంకర్ ఢీ

- ఒకరికి స్వల్పగాయాలు...

- డ్రైవర్ల అజాగ్రత్తలు..నిరక్ష్యం... తృటిలో తప్పిన ఘోరప్రమాదం...?



స్కార్పియో - ఆయిల్ ట్యాంకర్ ఢీ దృశ్యం

గుంతకల్లు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

63వ జాతీయ రహదారి గుంతకల్లు - గుత్తి రోడ్డు మార్గంలోని నక్కనదొడ్డి గ్రామ పరిధిలో సోమవారం ఓ స్కార్పియో - ఆయిల్ ట్యాంకర్ ఢీ కొన్న ప్రమాదంలో ఒక వ్యక్తి స్వల్పంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. సదరు సంఘటన పట్ల రూరల్ పోలీసులు, స్థానికుల సమాచారం మేరకు... విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామం నుండి గుంతకల్లు వైపు మీదుగా కర్నూలు పట్టణంలకు ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన స్కార్పియోలో డ్రైవర్ జె.కిరణ్‌కుమార్‌తో పాటు కా ్వలిటీ సర్వేయర్‌గా పనిచేస్తున్న ఉద్యోగి వాసుదేవుడు అనే ఇరువురు బయలుదేరారు. ఈక్రమంలోనే నక్కనదొడ్డి గ్రామంలోని ఐఓసి ఆయిల్ కేంద్రం నుండి బయలుదేరిన ఆయిల్ ట్యాంకర్ జాతీయ రహదారి రోడ్డు ఎక్కుతున్న తీరులో ఇరు వాహనాల డ్రైవర్లు నిర్లక్ష్యం తీరులో అజాగ్రత్తల డ్రైవింగ్ చేయడంతో ఢీ కొన్నాయన్నారు. సదరు సంఘటనలో స్కార్పియోలో ప్రయాణిస్తున్న ఉద్యోగికి మాత్రం స్వల్పగాయాలు కావడం, డ్రైవర్లుకు ఎలాంటి గాయాలు కాకపోవడం గమనార్హం. సదరు సంఘటన పట్ల వాహనాల రాకపోకల ప్రయాణాలలో వాహన ఛోధకుల నిర్లక్ష్యంతో కూడిన రోడ్డు నిభంధనల పాటింపులో అజాగ్రత్తల కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న తీరుందన్న సత్యానికి నిదర్శనమని, మరోమారు ఇలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా వాహనాల ఛోధకుల తీరు ప్రమాదాల నివారణ పట్ల రోడ్డు భద్రతల నియమాల పాటింపుపై ఆర్‌టిఓ కార్యాలయం అధికారులు తమ విధుల నిర్వహణలో అలసత్వం తీరుకు స్వస్థి చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్న స్థానికుల నుండి విమర్శల ఆరోపణలు వినిపిస్తుండటం విశేషం.

## శరవేగంగా హైమాక్స్ లైట్ల ఏర్పాటు పనులు



క్రేన్ సాయంతో లైట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పట్టణంలోని 4 ప్రధాన కూడళ్లలో 10 లక్షల రూపాయల వ్యయంతో హైమాక్స్ లైట్ల ఏర్పాటు పనులు శర వేగంగా కొనసాగుతున్నాయి. స్థానిక వైఎస్సార్ విగ్రహం, గుంతకల్లు రోడ్డు, బైపాస్, కణేకల్లు క్రాస్ కూడళ్లలో సోమవారం సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ పర్యవేక్షణలో క్రేన్ సాయంతో హైడ్రాలిక్ పోళ్లను ఇదివరకే నిర్మించి ఫ్లాట్‌ఫామ్‌కు బిగించారు. పట్టణంలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సుందరీకీకరణలో భాగంగా ఇప్పటికే వివిధ పనులు చేపట్టిన విషయం ప్రజలకు తెలిసిందే.

## నిర్వాసితుల పునరావాసానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించండి

న- మంత్రి పెద్దిరెడ్డిను కోరిన గ్రామస్థులు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండలం జీడిపల్లి గ్రామంలో హంద్రీనీవా కాలువపై రిజర్వాయర్ నిర్మాణం కారణంగా ముంపునకు గురై నష్టపోయిన గ్రామస్థులకు ప్రకటించిన పునరావాస ప్యాకేజీకు త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్న వార్షిక బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ఆ గ్రామస్థులు రాష్ట్ర విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ, అటవీ-పర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికు విన్నవించారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రిను ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో కలిసిన గ్రామస్థులు ఈ మేరకు వినతిపత్రాలు సమర్పించారు. జీడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కారణంగా గ్రామంలో నీటి ఊట ఏర్పడి ముంపునకు గురవుతోందని తద్వారా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇదివరకే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద 78.5 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తూ జీఓ విడుదల చేశారన్నారు. సదరు ప్యాకేజీకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఆదుకోవాలని గ్రామస్థులు మంత్రిను కోరారు.

## రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



రక్తదానం చేస్తున్న చంద్రశేఖర్

స్థానిక ప్రభుతా ్వసుపత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న జైనాబీ అనే రోగికి చంద్రశేఖర్ అనే యువకుడు రక్తదానం చేసి ఆదుకున్నాడు. సోమవారం లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి హనుమంతును సంప్రదించగా ఆయన సూచన మేరకు చంద్రశేఖర్ ఆసుపత్రికి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రోగి బంధువులు లెజెండ్ బ ్లడ్ ఆర్గనైజేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పరశురాం, అధ్యక్షులు రంజాన్ పాల్గొన్నారు.

## శ్రీ చంద్రమౌళీశ్వరుడి రథానికి గంటల బహుకరణ

-రూ.1.28 లక్షలతో చేయించిన దాత ఆకుకూర నాగరాజు కుటుంబం



గంటలను అందిస్తున్న ఆకుకూర నాగరాజు కుటుంబ సభ్యులు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

శ్రీ గవిమఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వరుడి రథానికి పట్టణానికి చెందిన ఆకుకూర నాగరాజు కుటుంబం 1.28 లక్షల రూపాయల వ్యయంతో తయారు చేయించిన 92 గంటలు అందించారు. సోమవారం రాత్రి మఠం దేవాదాయశాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దాత తన కుటుంబ సభ్యులతో కలిసి మఠం సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మకు రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సమక్షంలో గంటలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆకుకూర నాగరాజు, వార్డు సభ్యురాలు వనజ దంపతులు విలేఖరులతో మాట్లాడుతూ దివంగత ఆంజినేయులు జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని ఆకుకూర లక్ష్మిదేవి, తనయులు నాగరాజు, సంజీవ, మల్లికార్జునలు రథానికి గంటలను తయారు చేయించి మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు. మంగళవారం గంటలను రథానికి అలంకరిస్తామని అధికారులు తెలిపారని వివరించారు.

## పోలీసుల తీరు సరికాదు



బాధితులైన పర్వీన్ బాను, బాబ్జాన్‌లను పరామర్శిస్తున్న తెదేపా నాయకులు

పుట్టపర్తిరూరల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కదిరి తెదేపా నాయకులపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరికాదని తెదేపా నాయకులు ఖండించారు. రెండు రోజుల క్రితం కదిరి వార్డ్ కౌన్సిలర్ మరియు మహిళా అధ్యక్షురాలు పర్వీన్ బాను, తెదేపా యువనాయకులు బాబ్జాన్ మీద జరిగిన సంఘటన తెలుసుకొని సోమవారం కదిరిలోని వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పోలీసులు వారిపై ప్రవర్తించిన తీరు చాలా అన్యాయమని ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కదిరి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ, మాజీ జడ్పి ఛైర్మన్ పూలనాగరాజు, పెనుకొండ మహిళానాయకురాలు సవితమ్మ తదితరులతో పాటు పుట్టపర్తినాయకులు టౌన్ కన్వీనర్ రామాంజినేయులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ కార్యదర్శి మహమ్మద్ రఫీలు వారి స్వగృహానికి వెళ్ళి సంఘటన తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏ సమయంలోనైనా తాము వెన్నంటే ఉంటామని, ఎవరికీ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పినట్లు తెలియజేశారు.

## ఫ్యామిలీ డాక్టర్ విధానంతో మెరుగైన వైద్యం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు లభిస్తాయని ఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె కార్యక్రమంలో అధికారి డాక్టర్ నివేదిత పేర్కొన్నారు. సోమవారం వడ దెబ్బ, వ్యాయామం, మాతా శిశుసంరక్షణ, సీజనల్ వ్యాధులు, ఫ్యామిలీ ఫిజిషియన్ పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సుబ్బరాయని పల్లిలో నిర్వహించారు. ఎన్‌సిడి, సిడి, పాఠశాలలు, అంగన్‌వాడీల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి చిరు వ్యాధులకు చికిత్స అందించి ల్యాబ్ పరీక్షలను మందులను ప్రజలకు అందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, వ్యాయామం చేయడం వలన శారీరక ఉల్లాసం, మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉండి సంతోషకరమైన జీవనం కొనసాగించాలని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని, ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నాగ దుర్గదేవి, సిహెచ్ఓ నాగేష్, సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి సత్యమ్మ, ఆరోగ్య కార్యకర్త రాజశేఖర్, ఆశా కార్యకర్తలు శ్రీదేవి, లక్ష్మిదేవి, 104 సిబ్బంది, లక్ష్మిపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో నీటి సరఫరా పునరుద్ధరణ

-పైప్‌లైన్ పనులు కూడా పూర్తి చేయిస్తామన్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ



కుళాయికు నీటి విడుదలను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా, కార్యదర్శి

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల బీసీ కాలనీలో తాగు నీటి సమస్య పరిష్కరించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఫమిదా సోమవారం తెలిపారు. సత్యసాయి మంచి నీటి సరఫరా కార్మికులు సమ్మె చేస్తుండటంతో కొంత ఇబ్బందులు ఏర్పడగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ శివమ్మ పర్యవేక్షణలో సత్యసాయి మంచినీటి సరఫరా పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి 40కేఎల్ ఓహెచ్ఎస్ఆర్, సిస్టమ్ ట్యాంక్‌ను నీటిని పంపింగ్ చేయించడం జరిగిందన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు ఈనెల 25న ఉరవకొండ-కళ్యాణదుర్గం ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళన నిర్వహించిన విషయం తెలిసిందే. ఏఈ మాట్లాడుతూ గ్రామంలోని ఆదినారాయణ దొడ్డి వద్ద నుండి ఎస్ఎస్ ట్యాంకుకు, అక్కడి నుండి బీసీ కాలనీకు దాదాపు 7 లక్షల రూపాయల వ్యయంతో నూతన పైప్‌లైన్ ఏర్పాటు జరుగనుందని సంబంధిత కాంట్రాక్టర్‌తో పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించగా 10 రోజుల్లో పూర్తి చేస్తామన్నారన్నారు. పైప్‌లైన్ పనులు పూర్తి అయితే కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఏఈ వివరించారు.

## ట్యాంక్ మోటారుకు మరమ్మతులు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మోటారుకు మరమ్మతులు చేయిస్తున్న దృశ్యం

పట్టణంలోని 15వ వార్డు పరిధిలోగల శివరామిరెడ్డి కాలనీలో సిస్టమ్ ట్యాంక్‌కు సంబంధించిన మోటారుకు వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున మరమ్మతులు చేయించి నీటి సౌకర్యాన్ని పునరుద్ధరింపజేశారు. మోటారు కాలిపోవడంతో నీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందని స్థానిక ప్రజలు వార్డు సభ్యుడి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి విషయాన్ని సర్పంచ్ మీనుగ లలిత, కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌లకు వివరించారు. దీంతో వారు స్పందించి సోమవారం మెకానిక్‌లను పంపగా వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున మోటారుకు దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచ్, కార్యదర్శికు కృతజ్ఞతలు తెలిపారు.

## అనాధాశ్రమంలో వృద్ధుడి మృతి

-ఆశ్రమం ఆధ్వర్యంలోనే సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం. ఇన్‌సెట్‌లో హరిజన మారెప్ప

పట్టణంలోని శ్రీ విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామానికి చెందిన హరిజన మారెప్ప (60) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడని ఆశ్రమ వ్యవస్థాపకులు, విద్యావేత్త డి.ఎర్రిస్వామి తెలిపారు. మారెప్ప మరణం విషయాన్ని అతని బంధువులకు ఫోన్‌చేసి చెప్పినా స్పందన లేకపోవడంతో హిందూ స్మశాన వాటికలో ఆశ్రమం ఆధ్వర్యంలోనే హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు. మారెప్ప 2 నెలల క్రితమే ఆశ్రమంలో చేరాడని అప్పుడు అతను ఆరోగ్యంగానే ఉన్నాడని ఇటీవలే అతని ఆరోగ్యం చెడిపోయిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సహాయకులు రాంబాబు, సోమశేఖర్, శివారెడ్డి, బజ్జులయ్య, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రామగోపాల్‌రెడ్డికు మద్దతుగా టీఎన్ఎస్ఎఫ్ ప్రచారం

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి టీడీపీ బలపరుస్తున్న అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికు మద్దతుగా సోమవారం ఉరవకొండలో టీఎన్ఎస్ఎఫ్ ప్రచారం నిర్వహించింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.రాజశేఖర్ కరపత్రాలు పంచుతూ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేంతవరకు తమ పోరాట కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

## మార్చి 4న దావణగెరెకు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ రాక



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్

బళ్లారి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌లు మార్చి 4వ తేదీన దావణగెరెలో జరిగే ఆమ్ ఆద్మి పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఓటర్‌లకు, పార్టీ కార్యకర్తలకు ప్రమాణ వచనాలు బోధిస్తారని, ఆప్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి.కిరణ్‌కుమార్ తెలిపారు. నగరంలోని పత్రికాభవన్‌లో సోమవారంనాడు పత్రికాగోష్టిలో ఆయన మాట్లాడారు. దావణగెరె సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, తాలూకాల నుంచి బళ్లారి జిల్లావ్యాప్తంగా సుమారు 50 వేల మంది పార్టీ కార్యకర్తలు పాల్గొంటారన్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ పాలన జరుపుతున్న బీజేపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో భారీ అవినీతి, అవినీతి కుంభకోణాలు జరిపి ఎన్నికల సమయంలో ఓటర్‌లకు డబ్బు, ఇతర కానుకలు ఇవ్వడం ద్వారా ప్రభావం చూపుతున్నారని, దీనివల్ల మళ్లీ అధికారంలోకి వచ్చే పగటి కల కంటున్నారని, అది సాధ్యంకాదని, రాష్ట్రంలోని ఓటర్‌లు ఢిల్లీ, పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన జనపర యోజనలు, ప్రజాసంక్షేమ పథకాలు పాలనా యంత్రాంగాన్ని చక్కబెట్టిన తీరు సూక్ష్మంగా గమనిస్తున్నారని, 40 శాతం కమిషన్ ప్రభుత్వాలతో ప్రజలు బెజారెత్తిపోయారన్నారు. రాష్ట్రంలో తప్పనిసరిగా ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారని, రాష్ట్రంలో ఆప్ అధికారంలోకి వస్తే ఢిల్లీ తరహాలో అవినీతి రహిత అభివృద్ధి పనులు రాష్ట్రంలో చేపట్టడం జరుగుతుందన్నారు. మార్పు కోరే ప్రజలు ఈసారి ఆమ్ ఆద్మి పార్టీకి ఓటువేయాలని, ఇందుకోసం పార్టీ కార్యకర్తల్ని జాగృతి పరిచేందుకు మార్చి 4వ తేదీన ఢిల్లీకి సీఎం కేజ్రీవాల్ రానున్నారని, కేజ్రీవాల్ రాకతో రాష్ట్రంలో ఆమ్ ఆద్మి పార్టీకి హెచ్చు సంఖ్యలో కార్యకర్తలు సభ్యత్వం స్వీకరిస్తారన్న విశ్వాసం ఉన్నదన్నారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు వి.బి.మల్లప్ప, ఖలందర్, ప్రహ్లాదరెడ్డి, నాగప్పయాదవ్, క్రాంతికుమార్‌లు ఉన్నారు.

## ఘనంగా రాతి దూలం లాగుడు పోటీలు




రాతిదూలం పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం, ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది, సర్పంచు తదితరులు

కుందుర్పి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

వడ్డి పాళ్యం గ్రామంలో వెలసిన ప్రత్యక్ష వీరాంజినేయ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాతిదూలం లాగుడు పోటీలు కన్నుల పండువగా సాగాయి. సోమవారం రోజు గ్రామ పంచాయితీ సర ంపచు సహకారంతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఊరి బయట ఉన్న ఖాళీ స్థలంలో ఎద్దుల రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం ఎనిమిది జతలు ఎద్దులు పాల్గొనగా అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలానికి చెందిన రామాంజినేయులు ఎద్దులు మొదటి బహుమతిని గెలుచుకున్నారు వీరికి 50వేలు బహుమతి, మండలానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ రేవన్న అందజేశారు. అదే విధంగా ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన కె.చెన్నప్ప రెండు స్థానంలో నిలిచి 40వేలు, రాయదుర్గంకు చెందిన బంగి కృష్ణమూర్తి యాదవ్ మూడవస్థానంలో నిలిచి 30వేలు, ఆత్మకూరు మండలం కుర్లపల్లికి చెందిన అక్కమ్మ నాలగ్వ స్థానంలో నిలిచి 20వేలు, గుమ్మగట్ట మండలం కర్రే సూర్యదొడ్డి గ్రామానికి చెందిన జుట్ల చిన్న పాలయ్య ఐదవ స్థానంలో నిలిచి 10వేలు గెలచుకున్నారు. విజేతలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చలికేరి ఎమ్మెల్యే టి.రఘుమూర్తి ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. తరువాత ఆంజినేయస్వామి బ్రహ్మోత్సవాలను ఇంత ఘనంగాజరిపినందుకు ఎమ్మెల్యే వడ్డి పాల్యం గ్రామ సర్పంచు ఓబన్నకి, ఆలయ పూజారి హనుమంత రాయుడుకి సన్మానం చేశారు. ఈ స్వామివారిని ఎక్కువగా కర్ణాటక ప్రాంత ప్రజలే కొలుస్తారని ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఈ పోటీలను తిలకించడానికి స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

05ATP27_05ATP27.qxd 27-02-2023 PM 11:58 Page 1



## మంత్రికి ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే

తనకల్లు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: వైకాపా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, అనంతపురం సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ మినిస్టర్, విద్యుత్, సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు మైన్ అండ్ జియాలజీ మినిస్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం నందు నిర్వహి స్తున్న సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొనేందుకు విచ్చేస్తున్న సందర్భంగా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి తన వైకాపా శ్రేణులతో కలిసి తనకల్లు మండలం చీకటిమానిపల్లి వద్ద ఘనస్వాగతం పలికారు.


మంత్రిని స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

## ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా లీగల్ సెల్ నాయకులు

కదిరి టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు కెఎస్.బాహుద్దీన్‌లు ప్రచారం నిర్వహించారు. కదిరి కోర్టు ప్రాంగణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి అనంతపురం జిల్లా కోర్టు, హైకోర్టులో వెన్నపూస రవీంద్రారెడ్డి పని చేశారని, జిల్లా పరిషత్ ప్రతిపక్ష నాయకునిగా కూడా పని చేశారని, ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్సీగా ఎ న్నుకుంటే మన ప్రాంతం అభివృద్ది చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పిచ్చల శశికాంత్, గురు లింగస్వామి, శివశంకర్‌రెడ్డి, వైసిపి నాయకులు కొమ్మెద్ది అప్పన్న, దివాన్, బషీర్, బాబ్‌జాన్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ అభ్యర్థులకు ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా లీగల్ సెల్ నాయకులు

## వజ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

కదిరి టౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త వజ్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కదిరి ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమ వారం వజ్రభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 13 సంవత్సరాలుగా పేద, మధ్య తరగతి కుటుంబాల కు చెందిన ఎంతో మంది నిరుపేదలకు దాదాపు 50వేల పై చిలుకు కంటి ఆపరేషన్లను వజ్ర ఫౌండేషన్ ఆధ్వర యంలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కదిరి సబ్ డివిజన్ పరిధిలోని 10 మండలాలకు చెందిన 410 మంది వృద్దులను ఆపరేషన్ల కొరకు ఎంపిక చేశారు. కాగా వీరిని నాలుగు ప్రత్యేక బస్సులలో బెంగుళూరులోని శంకర్ నేత్రాల వైద్య శాలకు తరలిం చారు. ఈసందర్భంగా వృద్దులకు వజ్రభాస్కర్‌రెడ్డి భోజన సదుపాయం తోపాటు వారికి అన్ని వసతి సౌకర్యాలను కల్పించారు. దీంతో వృద్దులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


వృద్దులకు అభివాదం తెలియజేస్తున్న వజ్ర

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించండి - టీడీపి నాయకులు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : టిడిపి మద్దతు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న .భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని టిడిపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఇందులో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని వశిష్ట ఇంగ్లీష్ మీడియం పాఠశాల, వెంటసాయి ఐటిఐ, కొ ండకమర్ల కూడలిలో మాజీ జడ్పిటీసి పిట్టా ఓబుళరెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి అంజినప్ప, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, పార్లమెంట్ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్; సర ్పంచ్ శంకర్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు కొండే ఈశ్వర య్య, ఎస్సీ సెల్ అంజినప్ప, శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షబ్బీర్, చాంద్‌బాష; షాను, అంజిన్‌రెడ్డి, నాగరాజు తదితరులు పట్టభద్రుల ఇళ్లకు తిరిగి ప్రచారం నిర వ్హించారు. టిడిపి మద్దతు అభ్యర్థి రాంగోపా ల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించి రాష్ట్ర పురోభివృద్ధికి పాటుపడాలని అభ్యర్థించారు.


ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

## అక్కదేవతల ఆలయంలో ప్రత్యేక పూజలు

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : మండలంలోని దాదిరెడ్డిపల్లి సోమావతినది వంతెనపై కొలువైన అక్కదేవతల ఆలయంలో సోమవారం నల్లమాడ మండలం గోపేపల్లికి చెందిన లైన్‌మెన్ మల్లికార్జున మొక్కుబడిలో భాగంగా పూజారి వెంకటేష్ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మల్లికార్జు కుటుంబ సభ్యులు కవిత, సురేష్‌బాబు, అనిత, ఫణీంద్రయాదవ్‌లు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమ్మవారి సేవకుడు మల్లెల రమేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అతి తక్కువ వడ్డీతో గోల్డ్ లోన్‌లు ఇవ్వబడును - బ్యాంక్ మేనేజర్ శైలేందర్

తనకల్లు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ నల్లగుట్లపల్లి శాఖ ఆధ్వర్యంలో తవళం పంఛాయతీ గంధోడురి పల్లి గ్రామంలో కాళా బృందం చేత అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమను ఉద్దేశించి బ్యాంక్ మేనేజర్ శైలెందర్ మాట్లాడుతూ మా బ్యాంక్ యందు అన్ని డిపాజిట్‌లపై 7.8 వడ్డీ ఇవ్వడం జరుగుతుందని అతి తక్కువ వడ్డీ రేటుతో గోల్డ్ లోన్ ఇవ్వడం జరుగుతుందని, అదేవిదంగా గ్రామాల్లో లావాదేవీలు సులభతరం కావడానికి బ్యాంక్‌మిత్ర పెట్టడం జరిగిందని వీరి దగ్గర అన్ని లావాదేవులు జరుపు కోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ త్రినాథ్ బాబు, ఫీల్డ్ ఆఫీసర్ సూర్యతేజ, క్యాషియర్ వసీం, మెసెంజర్ వేమయ్య, బ్యాంక్ మిత్ర కిరణ్, మహేష్, శివశంకర్, నరసింహులు పాల్గొనడం జరిగింది.


మాట్లాడుతున్న బ్యాంక్ సిబ్బంది

## అగ్నిప్రమాదంలో 40 మామిడిచెట్లు దగ్ధం

అమడగూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండల కేంద్రానికి చెందిన చెన్నమ్మ, జయమ్మ, వెంకటరమణలకు చెంది న పొలంలో దాదాపు 400 మామిడిచెట్లు సాగుచేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో అందులో దాదాపు 40 మామిడిచెట్లు దగ్ధమయ్యా యని దీంతో దాదాపు 70 వేల రూపాయల వరకు నష్టంవాటిల్లిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే వారు ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయగా ఫైర్‌సిబ్బంది హుటావుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంట లను ఆర్పి ఎక్కువ నష్టం వాటిల్లకుండా చేశారు. దీంతో పొలం యజ మాను లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఎస్ఐ మన్సూర్, ఎల్ ఎఫ్ ఎర్రప్ప, డిఓపి రమణప్ప, వన్నూరుసాహెబ్, నాగరాజు, అమడగూరు ఉపసర్పంచు నవీన్, పట్టణ కన్వీనర్ సుధాకర్, రాజు, చలపతి, అంజి, తదితరులు పాల్గొన్నారు.


మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

## సజావుగా మండల సర్వసభ్యసమావేశం

అమడగూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశం సజావుగా సాగింది. ఈ కార్యక్రమంలో ఆ యా శాఖలకు సంబంధించిన అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి అందరికి చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం జగనన్న గృహాల విషయంలో వేగవంతం కావాలంటే లబ్దిదారులకు వెంటనే బేస్‌మట్టం బిల్లులు మంజూరు అయ్యేవిధంగా అధికారులు చొరవ తీసుకో వాలని లబ్దిదారుల వద్ద డబ్బులు లేక బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, తహాశీల్దార్ రెడ్డిశేఖర్, ఎంపిడిఒ ససీమా, వ్యవసాయాధికారి వీరజ్యోత్స్న, ఎంఇఒ జానెడ్డప్ప, ఎఇఒ షరీఫ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఎబిఎన్ గోపాల్, ఎనర్జీ ఎస్‌పిఇ అమరావతి, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సరస్వతి, శంకర్, షబ్బీర్, ప్రకాష్‌రెడ్డి, ఆదినారాయణ, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, నారాయణ, శ్రీరాములు, లక్ష్మినరసమ్మ, ఉపసర్పంచు నవీన్, వివిధ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## ఫైర్‌స్టేషన్‌లో ఒడిసిలో ఏర్పాటు చేయాలి

అమడగూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ఫైర్‌స్టేషన్‌ను ఒడిసిలో ఏర్పాటు చేయాలని అమడగూరు మండల ప్రజలు కోరుతున్నారు. అమడగూరుకు కదిరి 50 కిలోమీటర్లు వుండడంతో ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఫైర్‌ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకునే సమయానికి భారీగా నష్టం జరుగుతుందని మండల ప్రజలు పేర్కొం టున్నారు. ఫైర్‌స్టేషన్‌ను ఒడిసి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల ని గ్రామాల ప్రజలు మొరపెట్టుకున్నా ఉన్నతాధికారులు తమ గోడు పట్టించు కోలేదన్నారు. మారుమూల ప్రాంతమైన అమడగూరు మండలాన్ని దృష్టిలో వుంచుకుని ఇప్పటికైనా తమ మండలానికి అందుబాటులో వుండేలా ఫైర్‌స్టేషన్‌ను ఒడిసిలో ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## బీజేపి నాయకుల ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎలక్షన్ ప్రచారం

నంబులపూలకుంట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఎంఎల్‌సి ఎలక్షన్ ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు బీజేపి మండల అధ్యక్షులు కసెట్టి రామ్మోహన్, బీజేజి జనరల్ సెక్రటరీ మైనార్టీ మోర్చా షేక్ బాబ్‌జాన్, బీజేపి మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఇంతియాజ్, బీజేపి ట్రెజరర్ చాంద్‌భాషా, మైనార్టీ మోర్చా తదితరులు పాల్గొనడం జరిగింది.

## .ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించండి - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు



ప్రచారం నిర్వహిస్తున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా టిడిపి తరుపున పోటీ చేస్తున్న బూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కాల్వశ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శింగనమల మండల కేంద్రంలో క్లస్టర్ 3లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్ తీసుకుని నిరుద్యోగుల ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ విష సంస్కృతి వీడండి -ప్రీతి నాయక్ మరణం బాధాకరం : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మెడికో విద్యార్థి ప్రీతి నాయక్ మరణం బాధాకరం కారకులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమ వారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు దారవత్ ప్రీతి నాయక్ మృతిపై జెఎసి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. వైద్య విద్యార్థిని గిరిజన బిడ్డ దారవత్ ప్రీతి ర్యాగింగ్ విషకొరలకు బలైందని ఆవేదన చెందారు. ఉన్నత విద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీలను విద్యార్థులను వివిధ రూపాల్లో హింస వేదింపులకు గురి చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కిష్ణ,మాల మహానాడు ఓబుళరాజు, జేఏసీ నాయ కులు రేకులకుంట రామాంజినేయులు, వరి కూటి కాటమయ్య, రామకృష్ణ, చెన్న కేశవ, పాల్యా గణేష్‌నాయక్, ప్రతాప్, ముత్యాలమ్మ, శాంతమ్మ ఆ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తున్న దృశ్యం

## లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఇళ్ల హక్కు పత్రాలు పంపిణీ

బళ్లారి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త ; కర్ణాటక మురికివాడల నియంత్రణమండలిశాఖచే నగరంలోని గుర్తించిన మురికివాడ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మండలిచే పక్కా ఇళ్లు నిర్మించి అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి సోమవారంనాడు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఎమ్మెల్యే కాంగ్రెస్ వారు పనిగట్టుకొని తాము ఇళ్ల వద్దకు వెళ్లి ఇళ్ల పట్టాలు ఇచ్చిన సందర్భంలో అవి ఫేక్ పత్రాలుగా ప్రజల్లో అపప్రచారం చేశారని, ఇప్పుడు నేరుగా లబ్ధిదారులందరినీ పిలిచి రిజిస్ట్రేషన్ చేయించి ఇళ్ల హక్కు పత్రాలు పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ వారు ఇప్పుడు ఏమి చెబుతారని ప్రశ్నించారు. జిల్లా మురికివాడల నియంత్రణ అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో ఇళ్ల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో నగరంలోని మిల్లార్‌పేట, ఆంధ్రాళ్, ఇందిరానగర్, శ్రీరామ్‌పురం కాలనీ, బిసిలహళ్లి తదితర మురికివాడ ప్రాంతాల ప్రజలకు 300 మందికి పైగా ఇళ్ల హక్కు పత్రాలు అందజేసి ఎమ్మెల్యే మాట్లాడారు. నగరంలో మొత్తం 13 వేల మందికి పైగా లబ్ధిదారులకు పక్కా ఇళ్ల హక్కు పత్రాలను అందజేస్తున్నట్లు, ఇప్పటికే 7,500 మందికి పట్టాలను పంపిణీ చేశామన్నారు. ముమ్ముందు హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపిన ఆయన, కాంగ్రెస్ వారు చేస్తున్న విమర్శలకు సార్వజనికులు పట్టించుకోవద్దని, రిజిస్ట్రేషన్ జరిగిన హక్కు పత్రాలు, పక్కా హక్కు పత్రాలని మహానగరపాలికెలో ఫారం-02 పొంది అధీకృతం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం నివసిస్తున్న వాస్తు స్థలం పూర్తి సమాచారంతో మీ సమీపంలో ఎదురెదురుగా చుట్టుపక్కల గల పేర్లు కూడా నకాశాలో నమోదు చేయడం జరుగుతుందని, ఈ పక్కా హక్కు పత్రాలను తీసుకొని బ్యాంకుల్లో రుణ సౌలభ్యాన్ని పొందవచ్చన్నారు. బీజేపీ నాయకుడు యు.శివానంద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటికి వెళ్లి ఇంటి హక్కు పత్రాలను స్వయంగా అందజేశారని, రాష్ట్రంలోనే ఆదర్శనీయంగా మన ఎమ్మెల్యే నిరుపేదల పట్ల శ్రద్ధ కనబరిచి నిలిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంలో బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బసవరాజ్, మురికివాడల అభివృద్ధి మండలి అధికారులు ప్రకాష్, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూమిని ఆక్రమించాడని సర్పంచు, గ్రామస్తుల వినతి

యల్లనూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండలంలోని తిరుమ లాపురం గ్రామానికి చెందిన అజ్జుగుట్టు నారాయ ణరెడ్డి అనే వ్యక్తి గ్రామకంఠం భూమిని ఆక్రమించాడని సర్పంచు రామాంజులరెడ్డి, గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందచశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కంఠం సర్వేనెంబర్ 95లో 5 ఎకరాల భూమి వుందని, ఈ భూమిలో 2 ఎకరాల భూమిని నారాయణరెడ్డి ఆక్రమించుకున్నాడన్నారు. అలాగే ఎస్‌సి స్మశానవాటికకు వెళ్లే దారిని కూడా ఆక్రమించాడని కావునా మాపై దయ వుంచి గ్రామ కంఠం భూమి ఎస్‌సి స్మశాన వాటికకు వెళ్ల దారిని సర్వే చేయించి న్యాయం చేయాలని తహశీ ల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌రె డ్డి, రామలింగేశ్వర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న సర్పంచు, గ్రామస్తులు

## 20 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని వినతి

పుట్లూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త పుట్లూరు మండల కేంద్రంలో 20 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుతూ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ సుమతి కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పుట్లూరు మండలంలో 23 గ్రామ పంచాయతీలు వున్నాయని, దీనికి అనుగుణంగా 13 విలేజ్ క్లీనిక్‌లు వున్నాయి, మండలంలో 45 వేల మందికి పైగా జనాభా వుందన్నారు. గతంలో పుట్లూరు మండలం నియోజకవర్గంగా వున్నది, మండలలో అత్యధికంగా నిరుపేదలు, మధ్యతరగతి కుటుంబాలు, కార్మికులు, పెయింటర్స్, ఆటోడ్రైవర్లు, ఉపాధి హామి కూలీలు ఎక్కువగా వున్నా రన్నారు. మండల కేంద్రంలో పిహెచ్‌సి సెంటర్ కేవలం ఉదయం నుం డి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి కానీ ఈ మధ్యలో ఏదైనా జరిగితే దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా వుంటుం దన్నారు. కావునా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన వైద్యసే వలు అందించడానికి 24 గంటలు అందుబాటులో వుండే 20 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల అధ్య క్షులు కుందు శ్రీనివాసులరెడ్డి, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు రాగేని రామాంజియాదవ్, మండల ఇన్‌చార్జ్ వెంకటయ్య, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

## శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి హుండీ లెక్కింపు

యాడికి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమో హన్ అధ్యక్షతన ఇఒ దుర్గాప్ర సాద్, ఆలయ కమిటీ చైర్మన్ బొంబాయి రామిరె డ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్య ం లో ఆలయం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఇందులో 1,80,425 రూపాయల ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. అనంతరం ఏడాదికి సంబంధించి టెంకాయల వేలం నిర్వహించగా వై.నరేష్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి 2.73 లక్షలకు వేలం దక్కించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు హరిస్వామి, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


హుండీ సొమ్మును లెక్కిస్తున్న దృశ్యం

## విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు ఉపకరణాలు పంపిణీ

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండలంలోని పాఠశాలల్లో చదువుతున్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వం అందించిన ఉచిత ఉపకరణాలైన చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు, రోలేటర్స్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీదేవి, ఐఇఆర్‌టి బాలపెద్దక్క, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పిల్లలకు ఉపకరణాలు అందచేసిన దృశ్యం

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త పట్టణంలోని పురాతన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యే క ంగా అలంకరించారు. శ్రీరా జరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరి శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవి ధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.


శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

## పట్టణ ప్రజలు చెత్తను బయట పారవేయకుండా సహకరించాలి


మాట్లాడుతున్న కౌన్సిలర్లు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త పట్టణ ప్రజలు చెత్తను బయట పారవేయకుండా సహకరించాలని మున్సిపల్‌వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్‌చైర్మన్ చాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం కనిపిస్తోందన్నారు. ఎందుకంటే పారిశుద్ధ్య వాహనాలు మరమ్మతులు అని చెప్పి రెండు సంవత్సరాల నుండి మూలన వేయడం ద్వారా అవి తుప్పు పట్టి దెబ్బతినే పరిస్థితి ఏర్పడిందన్నారు. మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులతో మరమ్మతు చేయిస్తామంటే పోలీసు బలగాలు దింపి అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నారని చివరికి ఆ వాహనాలను మరమ్మతుల కొరకు మున్సిపల్‌చైర్మన్ చొరవ తీసుకుని వాటిని ఆటోనగర్‌కు తరలించడం జరిగిందన్నారు. దీంతో పట్టణ ప్రజలు అర్థం చేసుకుని చెత్తను బయట పారవేయకుండా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం, కౌన్సిలర్లు లక్ష్మీదేవి, రేష్మపర్వీన్, విజయకుమార్, షెక్షావలి, మల్లికార్జున పాల్గొన్నారు.

## సైనిక్‌స్కూల్‌కు ఎంపికైన మౌర్యస్కూల్ విద్యార్థులు

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త ఇటీవల వెలువడిన సైనిక్ స్కూల్ పాఠశాల ఫలితాల్లో మౌర్యస్కూల్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఎంపికయ్యారు. మొత్తం 10 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 7 మంది విద్యార్థులు ఎంపికయ్యారని మౌర్య స్కూల్ అధినేత లక్కినేని ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ నాగరాజుతో పాటు పాఠశాల కరస్పాండెంట్ లక్కినేని ఆంజనేయులు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను అభినందించి విద్యార్థులకు బహుమతులు అందచేశారు.


అభినందిస్తున్న ఎంఇఒ నాగరాజు

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

యాడికి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త మండలంలోని పిన్నేపల్లి గ్రామ పొలంలో గత రాత్రి విద్యుదాఘాతంతో రంగనా యకులు (23) అనే యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తప్పిపో యిన గొర్రెల కోసం రంగనాయకులు వెతుకుతూ వుండగా విద్యుత్‌తీగలు ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందినట్లు పోలీసులకు తెలిపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.


మృతి చెందిన రంగ నాయకులు

## పలువురికి ఆర్థిక సాయం అందించిన ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త గార్లదిన్నె మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందినటువంటి ప్రజలు తమ ఆర్థిక ఆరోగ్య సమస్యలను తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి గార్లదిన్నె మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన కురువ ఈరన్న కుమారుడు రాము వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, కొప్పలకొండ గ్రామానికి చెందిన ఓబులేష్‌కు మెరుగైన వైద్యంకొరకు పదివేల రూపాయల ఆర్థిక సాయం, ఇల్లూరు గ్రామంలో హరిజనవాడకు చెందిన నాగలక్ష్మి కూతురు పార్వతి వివాహానికి రూ.10వేలరూపాయలు ఆర్థిక సాయం, కొప్పలకొండ గ్రామ నివాసితులు రమేష్‌కుమార్ సాయికుమార్ వివా హానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, కుప్పల కొండ గ్రామ నివాసితులు ఏరికల క్రిష్ణప్ప కుమారుడు నాగేంద్ర వివాహానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం, కోటంక గ్రామ నివాసితులు ఏరికల రామాంజినేయులు కుమారుడు ధనరాజ్ వివాహానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం, కల్లూరు ఆర్ఎస్ గ్రామానికి చెందిన రమీజా మేనకోడలు వివాహానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం, ముంటిమడుగు గ్రామ నివాసి తులు ఎన్నికల వెంకటేష్ కుమారుడు భరత్ వివాహానికి 10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియో జక వర్గ పరిదిలోనిఎవరైనా నిరుపేదలు ఉంటే అలాంటి వారికి ఆరోగ్య, ఆర్థిక, పలు శుభకార్యాలకు సంప్రదిస్తే అలాంటి వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రామాలప్రజలు తదితరులు పాల్గొన్నారు.


ముంటి మడుగు కేశవరెడ్డి

## మాజీ సర్పంచు వడ్ల సుంకమ్మ తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు



కాలిపోయిన మామిడి చెట్లు

గార్లదిన్నె, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త గార్లదిన్నె మండల పరిధజలోని కల్లూరు గ్రామంలో మాజీ సర్పంచు వడ్ల సుంకమ్మకు ముంటిమడుగు గ్రామరెవెన్యూ పొలం సంబంధించినటువంటి 337 సర్వే నెంబర్ తనకున్నటువంటి ఐదు ఎకరాల పొలంలో మామిడి తోటను సాగు చేసుకుంటున్నారు. అయితే తన పొల సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం ద్వారా తన తోటలో ఉన్నటువంటి మూడు లక్షల రూపాయల విలువగల డ్రిప్ పైపులు, స్ప్రింక్లర్లు పైపులు, పివిసి పైపులు మొత్తం నిప్పుకి బూడిద కావడంతో తోటలో ఉన్నటువంటి మామిడి చెట్లు, టెంకాయ చెట్లు మొత్తం కాలి బూడిద కావడంతో అక్కడే ఉన్నటువంటి గిర్రెల కాపర్లు ఆర్పడానికి ప్రయత్నం చేయగా అగ్గి మంటలు ఎక్కువగా వస్తున్నందున వెంటనే మాజీ సర్పంచు వడ్ల సుంకన్న కుమారులకు తెలియజేశారు. అయితే వారు వచ్చే సమయానికి తోట మొత్తం పూర్తిగా మం టలు వ్యాపించడంతో కళ్ల ముందరే కన్న కడుకుళ్లా పెంచుకున్నటువంటి చెట్లు కాలి పోతుండటంతో మంటలు ఆర్పడానికి ఎంత ప్రయత్నం చేయగా వ్యవసాయ తోటలోని వ్యవసాయ సామాగ్రి మొత ం బూడిద అయిపోయింది. వడ్ల సుంకన్న ఫిర్యాదు మేరకు ఎస్ఐ సాగర్ కేసు దర్యాప్తుచేపట్టారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభాకర్‌చౌదరి ఆదేశాలతో మాజీ కార్పొరేటర్ క్లస్టర్ ఇన్‌చార్జ్ సరిపూటి రమణ ఆధ్వర్యంలో 19వ డివిజన్‌లోని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహజచారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ నారాయణస్వామి యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఓబులరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జ్ రజాక్, సరిపూటి శ్రీకాంత్, యన్‌బికె నారాయణస్వామి, నాగరాజునాయుడు, సున్నం శ్రీనివాసులు, పరంధామా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఓటరు ఒక్క ఛాన్స్ అంటే మోసపోయినాము. ఈ రాష్ట్రంకు దిశా నిర్దేశం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.

## జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి - ఎపిడబ్ల్యూజెఫ్ నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త బ్యూరో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఏపిడబ్ల్యూజె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎ.షఫీవుల్లా, ప్రధాన కార్యదర్శి ఆర్.రామాంజి నేయులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. కదిరిలో ఇద్దరు గ్రూపుల మధ్య జరిగిన ఘర్షణను కవర్ చేయడానికి వెళ్లిన రిపోర్టర్లపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడాన్ని ఎపిడబ్ల్యూజెఎఫ్ తీవ్రంగా ఖండిస్తోంది. కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులు మొబైల్‌ఫోన్లను సిఐ టి.మధు లాక్కోవడమే కాకుండా, ఆయన విధులకు ఆటంకం కల్పించారంటూ కేసులు నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. జరుగుతున్న పరిణా మాలను బాహ్య ప్రపంచానికి తెలియజేయకుండా అడ్డుకునే ప్రయత్నం చేసింది సిఐ టి.మధు అయితే ఆయన ఇప్పుడు టిడిపి నాయకులతోపాటు కలిపి మీడియా ప్రతినిధులపై కేసులు నమోదు చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే మీడియా ప్రతినిధులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని ఎపిడబ్ల్యూ జెఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు కూడా సిద్దమవుతామని తెలిపారు.

